# ఎప్పుడూ ఎడారై....

సాయంత్రం ఆరున్నర కావస్తోంది.

భూమితల్లి ఎర్రటి అబార్షన్ పిల్ మింగినంత వేగంగా సూరీడు వెళ్లిపోయాడు. చంద్రుడు కొత్త పెళ్లి కొడుకులా వస్తూనే వెన్నెలని స్ఖలించాడు.

ఆ బంగళాలో... రంగనాయకి అందరికీ హుకుం జారీ చేసింది.

"ఈ రోజు విదేశీ ప్యాసింజర్లు వస్తుంద్రు. బాగా తయారై వుండుంద్రి. డాలర్లు రాలుతాయ్. ఎవరైనా తిక్కతిక్క వేషాలేస్తే మాత్రం పల్లురాల్తాయ్" అని దాంతో ఆ బిల్డింగ్‌లో వున్న పదకొండు గదుల్లోనూ హుషారెత్తింది. కాటుకడబ్బాలు ఖాళీ అయ్యాయి... పెదాల్ని కోస్తే రక్తంతో తడిసినట్టు లిప్‌స్టిక్‌ల రంగు కురిసింది... మల్లెలు తెల్ల బంగారంలా సింగారించబడ్డాయ్... సెంటువాసనలు ముక్కు పుటాల్ని అదరగొట్టేలా అలుముకున్నాయి... గాజుల గలగలలు... నవ్వుల్లో కలగలిసిపోతున్నాయి. అంతా ఆనందంగా, కోలాహలంగా వుంది.

తన గదిలో బాగా సింగారించుకొని అద్దంలో చూసుకుంది పద్నాలుగేళ్ల పులకిత యామిని. తన అందం రోజురోజుకీ నిండుదనాన్నిస్తుంటే... అద్దంలో పదే పదే చూస్కుంటూ, పెళ్లి కూతుర్లా వున్నాను అనుకుంది. ఆ పదం నిషిద్ధం అన్నట్లుగా అన్పించి మనసు బరువెక్కింది. ఆ బిల్డింగ్‌లో ముగ్గురే తన వయసు వాళ్లు. మిగితా ఆడవాళ్లంతా ఇరవై అయిదు, ముప్పయ్ ఏళ్లు దాటిన వాళ్లే.

"అమ్మ తనని పెళ్లి కూతురు చేస్తే ఇంతకన్నా బాగా వుండేదాన్నేమో ?"... అనుకొని చేతుల్లో పండిన గోరింటాకు చూసుకుంది. 'మందారంలా పూస్తే మంచి మొగుడొస్తాడు" అనే పాట గుర్తొచ్చి మనసు మళ్లీ మూగవోయింది. ఆర్ద్రంగా బరువెక్కింది. అది తేలిక

పడాలంటే... ఏదోరాసుకోవాలి. తప్పదు. లేకపోతే రోజంతా ఏదో బాధగా వుంటుంది. తను డల్‌గా వుంటె రంగనాయకి కొడుతుంది. ప్యాసింజర్‌ని సంతృప్తి పెట్టకపోతే... వాళ్ల డబ్బు తక్కువిస్తే తననే కొడుతుంది. అయినా ఈరోజు ఫారిన్ కస్టమర్లు వస్తారని చెప్పింది. వాళ్లు వచ్చేలోగా ఏదైనా రాసుకోవాలి అని డ్రెస్సింగ్ టేబిల్ లోంచి పెన్ను, కాపీ తీసి రాసుకోవటం మొదలెట్టింది.

ఎంత సేపయిందో తెలీలేదు...

దాదాపు ఎనిమిది కావస్తుంటే... తలుపు దగ్గర రంగనాయకి మాట విన్పించి ఉలిక్కిపడింది.

"ఏం చేస్తున్నావే దొంగముండా నీ మొహానికి ఎప్పుడేదో రాసుకుంటుంటావే. ప్యాసింజర్ వస్తే నవ్వుతూ ఎదురురావాలని తెలీదా ? దరిద్రపు రండా..." అని తన వెనకేవున్న

ఓ ఇంగ్లీష్ వ్యక్తి వైపు తిరిగి నవ్వింది

అతడూ నవ్వాడు

"ఇదే సార్.... ఇప్పటి వరకూ ఎవలూ బోణి చెయ్యలె. పోరిమస్తుగుంటది. మీరే ఈ రాత్రంతా వుండిపోతారు". అంది కిల్లీ నమిలిన గారపల్లు బయటపెట్టి.

అతడో క్షణం... గదిలో వున్న యామిని వైపు చూసి 'ఓ...నైస్‌గాళ్' అన్నాడు కనుబొమ్మ ఎగరేస్తూ.

"ఇగ మీ పని చూస్కోండ్రి...మళ్లోసారి ఇండియా వత్తె డైరెట్టుగా ఈ రంగనాయకి దగ్గరే వాల్తారు... ఒసేయ్ యామిని... కిల్లీవేస్కో అలాగే తలుపేస్కో" అని వెళ్ళింది. అతడికి యాభై ఏళ్లుంటాయేమో... అంటే తనకి తండ్రి వుంటె ఇంత వయసుండేది.

తండ్రి... ???

కనీసం తండ్రిపేరు లేకనే తనని ఏ స్కూల్లో జాయిన్ చేస్కోలేదు. లేకుంటే తనెంత బాగా చదువుకునేది.

"వాట్స్ యువర్ నేమ్... నీ పేరు......" అన్నాడతడు మంచంపై కూచుంటూ. ఈ లోకంలో పడ్డ యామిని తలుపేసి వచ్చి పేరు చెప్పింది.

"మీకు తెలుగొచ్చా... ఎందుకంటె నాకు ఇంగ్లీష్ రాదు" చనువుగా అతడి ప్రక్కన కూచుంది. వాడి పిల్లి కళ్లల్లోకి చూడాలంటే మాత్రం భయపడి నేలచూపులు చూస్తోంది.

"తెలుగువచ్చు... నా పేరు నికోలస్. మేం ఇండియాకి ఎందుకు వచ్చామో తెల్సా? బాల వేశ్యల సంఖ్యలో రెండో స్థానంలో వున్న భారతదేశంలో... సెక్స్ టూరిజం పేరిట సర్వే చేయటానికి వచ్చాం". వచ్చీరాని తెలుగులో చెప్పాడు నికోలస్.

"ఓస్... సర్వే కోసమే వచ్చారా... ఇంకా దేనికోసమో అనుకున్నా..." నవ్వింది యామిని. పైట కిందికి జారింది. నికోలస్ దృష్టి యామిని చెస్ట్‌పై పడింది. అంత చిన్న వయసులోనే జవరాలితనం ప్రదర్శిస్తున్న ఆ పిల్లపై ముచ్చటేసింది. అయినా స్థిరంగా కూచుంటూ "సెక్స్ టూరిజంలో వచ్చిన ఇరవై అయిదుమంది సభ్యుల్లో నేనూ ఒకన్ని. మీ కష్టనష్టాలు వినిపోదామని వచ్చాను, రంగనాయకకి డబ్బు కట్టాను" అని చెప్పాడు.

" మా కష్టనష్టాలు వినడానికి అమెరికానుంచి వచ్చారా సార్?" ఆశ్చర్యంగా అడిగింది.

"అవును. నువ్వీ వృత్తిలోకి ఎలా దిగావ్?" అనడిగాడు.

"నాకు చదువుకోవాలనే వుండేసార్ కాని మా అమ్మ ఎన్ని స్కూల్లు తిరిగినా తండ్రి పేరు లేనిదే చేర్చుకోమన్నారు. వేశ్యల వృత్తిలో తండ్రులుండరు. తల్లి పేరు రాసుకోవాలని మా అమ్మ కోర్టుకెక్కింది. కోర్టు తీర్పు రావడానికి రెండేళ్లు పట్టింది. ఆ లోగా మా అమ్మ ఏయిడ్స్ వ్యాధితో చచ్చిపోయింది. రంగనాయకి నన్ను పెద్ద చేసింది" అని చెప్పింది యామిని.

"ఇక్కడ బాలవేశ్యల పరిస్థితి ఎలా వుంది?"

"కస్టమర్లు రాక డబ్బులు దొరక్కపోతే అన్నం కూడా సరిగా పెట్టరు సార్. మాకు మాత్రం అవయవాలు పుష్టిగా పెరగాలని అన్నం పెడతారు నాకు, సుశీలకి, కరిష్మాకి..."

అతడేదో రాసుకున్నాడు...

"నువ్వే మాత్రం చదువుకోలేదా... మరి నేను వచ్చేసరికి ఏదో రాస్కుంటున్నావ్ ?' ' అనడిగాడు. ఆ మాటకి యామిని సిగ్గుపడింది.

"అప్పుడప్పుడు కవితలు రాస్కుంటా సార్ !" అంది.

నికోలస్ త్రుళ్లిపడ్డాడు. "వాట్.... యూరైట్ పోయెట్రీ ?" అన్నాడు.

"అవున్సార్... ఏదో నాకు తోచింది రాసిపెట్టుకుంటాను" అంది.

"ఏదీ ఓ పోయెమ్ చెప్పు" అన్నాడతాడు ఉత్సుకతగా. యామిని ముఖం వెలిగిపోయింది. తను రాసిన కవితల్ని విన్పించమన్న మొదటి వ్యక్తి అతడు. పైట కూడా సవరించుకోకుండా వెళ్లి తన కవితల నోటుబుక్ తీసికొచ్చి అతడెదురుగా కూచొని చప్పున ఓ కవిత చదివింది.

"మొహానికి మేకప్ వున్నా...

శీలానికి లాకప్ లేక...

కామానికి కామాలున్నా...

జీవితాలకి ఫుల్‌స్టాప్ లేక...."

"ఎలా వుంది సార్ ?" అనడిగింది. అతడు నవ్వి వూరుకున్నాడు.

"సిగరెట్ల వాసన...

కిళ్లీల వాసన...

సెంట్ల వాసన...

వీర్యం వాసనలు కలుషితం చేస్తుంటే

కన్నీరనే డెటాల్‌తో గుండె గదుల్ని శుభ్రం చేస్కుంటాం"

అని చదివి ఇదెలా వుంది సార్ అంది. అతడు యామిని వంక తదేకంగా చూస్తున్నాడు. మేం సుఖాన్ని ఎగుమతి చేస్తూ, రోగాల్ని దిగుమతి చేస్కుంటాం. కామాన్ని ఉప్పొంగిస్తూ కన్నీటిని అణిచిపెట్టుకుంటాం. ఆడదానిగా కన్నా ఆల్‌కబీర్‌కు వెళ్లే గొడ్డుగా పుట్టివున్నా బావుండన్పిస్తుంది. అలాంటి కవిత చెప్పమంటారా సార్ అని పేజీలు తిరగేసి...

"పన్నెండేళ్లకే

తొడల మధ్య నెత్తురు మడుగైనప్పుడు

వెక్కి వెక్కి ఏడ్చాను...

పిడిబాకులు కలలో కూడా నులిపెడుతుంటె

ఉలిక్కి పడుతూ భయపడ్డాను...

పదమూడేళ్లకే... కారిపోతున్న కన్నీటి చుక్క సైతం

వీర్యం వాసనేస్తుంటే... నవ్వుకున్నాను.

పద్నాలుగేళ్లకే... ఎదగని గర్భసంచీలో పొదగకముందే

క్యాప్సూల్స్ దాడి చేస్తున్నప్పుడు... రొమ్ముల చిటారుకొమ్మల్లోంచి

పాలకు బదులు వీర్యం చుక్కలు జాలువారితే

గర్వపడ్డాను....

క్రమంగా... నరాల్లోని రక్తంసైతం వీర్యంగా మారిపోతుంటే...

విర్రవీగుతున్నాను.

కాని... చచ్చాక మా శవంపై గుప్పెడు 'కిరోసిన్ మాత్రమే' పోయండి

అని ప్రార్థిస్తున్నాను"

ఇదెలా వుంది సార్... నా కవితలు బాగా లేవా ? మీ కర్థం కాలేదా ? " కొంచెం

ఆందోళనగా అడిగింది.

"నువ్విదే వృత్తిలో సెటిలవుతావా ? " అని అతడు సడెన్‌గా అడిగాడు. దాంతో తన కవితలు అతడికి నచ్చలేదని అర్థమై మొహం చిన్నబోయింది. కాపి పక్కన పడేసి ఉద్వేగంగా మంచం దిగింది.

"ఇదే వృత్తి కాకపోతే... దేంట్లో స్థిరపడమంటారు సార్. మాకూ చదువుకోవాలని వుంటుంది. ఉద్యోగాలు చేయాలని వుంటుంది. పెళ్లి చేస్కోవాలని వుంటుంది. ఓ ఇల్లాలిగా కాపురం చేస్కోవాలని వుంటుంది. అన్నింటికన్నా ముందుగా ఈ నరకం నుంచి బయట పడాలని వుంటుంది. మీ సర్వేలు, రిపోర్టులు మా బతుకుల్ని ఈడ్చటానికి తప్ప... కన్నీళ్లు తుడవడానికి పనికొస్తాయా ? పట్టుబడ్డ ప్రతిసారీ మేం కట్టే రెండు, మూడు వందల రూపాయల్తో న్యాయస్థానం ద్వారా ప్రతి రాష్ట్రప్రభుత్వం సంవత్సరానికి మూడుకోట్ల రూపాయల ఆదాయం పొందుతోంది. కేసుల్ని వాదించే లాయర్లు తొమ్మిది కోట్ల రూపాయల్ని ఏటా దొబ్బుతున్నారు. మామూళ్ల రూపంలో పోలీసులు 15కోట్ల రూపాయల్ని గుంజుతున్నారు. మాకు ట్రీట్‌మెంట్లిస్తూ డాక్టర్లు ఇరవై కోట్ల రూపాయలు తెల్లకోట్లలో కుక్కుకుంటున్నారు. మందుల కోసం 80కోట్ల రూపాయలు మందుల కంపెనీలకి తరలిపోతున్నాయి. మేం వాడే కాస్మోటిక్స్ ద్వారా వ్యాపారులు, దళారులు రెండు వందల కోట్లు సంపాదిస్తున్నారు. ఇవన్నీ 'నగ్న' సత్యాలు. చీకటి నిజాలు సార్. ఇక మా విషయానికొస్తే... బాల వేశ్యల సంఖ్యలో భారతదేశం రెండో స్థానానికి ఎక్కిందని రాసేబదులు... ప్రపంచమంతటా బాల్యమంటే ఒక్కటేనని... దిగజారిన మా దుస్థితిని సవరించడానికి సర్వేలు చేయండి. అప్పుడు రిపోర్టులు రాయండి... కథ్రలాయండి... కవిత్రలాయండి... అంతదాకా మా బాల్యమూ ఇంతే.. మా బతుకులూ ఇంతే... యామిని కళ్లల్లో నీళ్లు ఉబికివచ్చాయి. గుండెలెగిసి పడ్డాయి. దుఃఖం ఉప్పెనలా వచ్చింది.

నికోలస్ "కూల్‌డౌన్...అయాం సారీ" అంటూ యామినిని దగ్గరికి తీసుకున్నాడు.ఏ ఆలంబనో దొరికినట్టుగా ఒదిగిపోయింది. ఆమె లేలేత అందాలు నరాల్ని తట్టిలేపుతుంటె నికోలస్ మెల్లిగా తడుముతూ... ఆమెను ఆక్రమించడం మొదలెట్టాడు.

వాడసలే తెల్లవాడు...

వాడెప్పుడూ అంతే... వ్యాపారం కోసమని అడుగుపెట్టి దేశాన్నే ఆక్రమించుకున్న వాడు... యామిని శరీరం వాడికో లెక్కకాదు. పర్యాటక మారకం చెల్లించి సెక్స్‌టూరిజం పేరిట వచ్చి పనిలో పనిగా అనుభవించి పోవటం వాడి అంతరార్థం. అది ఏదైనా వృత్తిపరంగా యామిని అర్పించుకుంది.

నికోలస్ వెళ్లిపోతూ "నువ్వూ... నీ మాటలు, నీ కవితలు నాకు బాగా నచ్చాయి. ఇది తీసుకో..." అంటూ ఓ డాలర్ నోటు చేతిలో పెట్టి వెళ్లిపోయాడు.

ఎన్నడూ చూడని ఆ నోటుని వింతగా చూస్తుండగానే... రంగనాయకి మాట విన్పించి

జాకెట్‌లో దాచేసింది.

"ఇదో యామినీ.. . తెల్లోడు పోయాడుగాని... వెంకటరమణ వచ్చాడు. చూస్కో" అంది వరండాలోంచి. వెంకటరమణ రెగ్యులర్ కస్టమర్. ముప్పయ్ ఏళ్లుంటాయేమో... సిగరెట్ పీకని పడేస్తూ గదిలోకి రానేవచ్చాడు. క్షణాల్లో విస్కీవాసన ఆ గదిలోని సెంట్ వాసనని డామినేట్ చేసింది.

"ఏంటి యామినీ అది ?" అనడిగాడు వస్తూనే.

"రమణా... రంగనాయకికి చెప్పకే.... ఇది ఆ ఇంగ్లీషోడు ఇచ్చి వెళ్లాడు డాలర్ నోటు" అంది ఆనందంగా.

వెంకటరమణ నవ్వాడు. ఆ నవ్వులోని అంతరార్థం అర్థంగాక అనుమానంగా చూసింది.

"పిచ్చిదానా... ఆ డాలర్ ఇండియాలో చెల్తుందా. అమెరికాలోనైతే చెల్తుంది. ఆ ఇంగ్లీషోడు పిచ్చోడేం కాదు. అదిక్కడ వాడిక్కూడా చెల్లదు. అందుకే నీకు పడేసి పోయాడు" అని నవ్వాడు.

యామిని దిగాలుగా మంచంపై కూలబడింది.

"ఓర్నీ... తెల్లకుక్కగాడు... చిన్న పోరినని మోసం చేసి పోయుంటడు" అని తిట్టుకుంది.

"సరే కాని... నేను ఎప్పుడైనా బొంబాయికో, ఢిల్లీకో ఇండియన్ ఎంబసీకి పోయి నప్పుడు ఆ డాలర్ నోటు మార్పిచ్చుకోస్తా అయినా దీనికెంత... ఇక్కడి వందరూపాయలు కూడా రావు తెల్సా ?" అన్నాడు డాలర్‌ని త్రిప్పి త్రిప్పి చూస్తూ....

"మరి వందిచ్చి ఆ డాలర్ నోటు నువ్వే తీస్కోరాదు" అంది.

"వందకాదు రంగనాయక్కి తెలీకుండా రెండొందలిస్తా... డాలర్ నోటే కాదు. నీలో దాక్కున్నదంతా కూడా ఇచ్చేయాలి" అంటూ డాలర్ జేబులో పెట్టుకుంటూ రెండు వందనోట్లుచేతిలో పెట్టి మీద పడ్డాడు.

యామినిపైబడి నలిపేస్తున్న వెంకటరమణ ఆలోచనలన్నీ అయిదు వేలొచ్చే డాలర్ నోటు గురించే ఆలోచిస్తుంటే...

నలిగిపోతున్న యామిని రెండొందలతో ఏపుస్తకాలు కొనుక్కోవాలి అన్న ఆలోచనలో మునుగుతూనే... బాధతో మూలుగుతోంది.

★ ★ ★